క్లుప్తంగా

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



రాజాం : పూజలందుకుంటున్న అయ్యప్పస్వామి

రాజాం: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా గురుస్వాములు ఉమాపతిశేషు స్వామి, వంశీస్వామి ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామికి పంచామృతాభిషేకాలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెట్ల నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ

వంగర: స్థానిక మరియగిరి చర్చి మార్గంలో మెట్ల నిర్మాణ పనులకు ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ బుధవారం శంకుస్థాపన చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో వైఎస్సార్‌సీపీ నేత కనగల పారినాయుడు మెట్ల నిర్మాణానికి హామీ ఇవ్వడంతో సర్పంచ్ కనగల భారతి, ఎంపీటీసీ సభ్యురాలు కనగల పద్మ సొంత నిధులు సమకూర్చారు. ఇచ్చిన మాట ప్రకారం పనులు చేసేందుకు ముందుకు వచ్చిన పారినాయుడును ఎంపీపీ అభినందించారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు కాంబోతుల భగవతి, బెవర అప్పలనాయుడు, ఏనుగుతల వెంకటినాయుడు, ఆవు చిన్నప్పలనాయుడు, యలకల వాసునాయుడు, గొండేల తవిటయ్య మాస్టారు, గొండేల మన్మథరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



సీజ్ చేసిన ట్రాక్టర్‌తో ఏఎస్సై కొండలరావు

బాడంగి: పెంట–భీమవరం వేగావతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు ముగకోలనీ వద్ద పోలీసులు కాపుకాసి ట్రాక్టర్‌ను అడ్డుకున్నారు. ఇసుక తరలింపునకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఏఎస్సై డి.కొండలరావు తెలిపారు.

ఉపాధ్యాయుడికి సత్కారం



ఉపాధ్యాయుడు రమేష్‌ను సత్కరిస్తున్న పీఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులు

బాడంగి: స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు దాకేటి రమేష్‌ను హెచ్‌ఎం ఎస్.త్రినాథనాయుడు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎల్.శేషగిరిరావు, తదితరులు బుధవారం ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు డిజటల్ విద్యను అందించడంతో పాటు పలువురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికయ్యేలా తర్ఫీదు నిచ్చినందుకు, అలాగే పాఠశాలకు రూ.10 వేలు విలువ చేసే సీలింగ్ ఫ్యాన్లను వితరణ చేసినందుకు ఆయన్ను అభినందించారు. ఆయన సేవలను కొనియాడుతూ సత్కరించారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



వాహన తనఖీలు చేస్తున్న పోలీసులు

రామభద్రపురం: స్థానిక జాతీయ రహదారిలో పోలీస్ చెక్‌పోస్టు వద్ద సీఐ తిరుమలరావు, ఎస్సై సురేంద్రనాయుడు బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. సరిహద్దున ఉన్న ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి మద్యం, గంజాయి, ఖైనీ, గుట్కా వంటి మాదక ద్రవ్యాల అక్రమరవాణా నిఘా పెట్టినట్లు చెప్పారు. నిషేధిత ఉత్పత్తులు రవాణాకు పాల్పడినా, రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

దోసరిలో గ్రామదేవత సంబరాలు

రాజాం: మండలంలోని దోసరిలో మూడు రోజులుగా గ్రామదేవత పైడితల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. సుదూర ప్రాంతాలకు చెందిన బంధువులు అధిక సంఖ్యలో రావడంతో గ్రామం కళకళలాడింది.

మహిళాభివృద్ధే జగనన్న ఆశయం ..

- జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కంబాల జోగులు
- షాలీపేట వద్ద మూడో విడత వైఎస్సార్ ఆసరా పంపిణీ



సంతకవిటి : చెక్ అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే జోగులు, తదితరులు

సంతకవిటి:

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సీఎం జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండలంలోని షాలీపేట వద్ద వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత టీడీపీ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని ఆరోపించారు. బ్యాంకులు ఇచ్చిన రుణాలను చెల్లించలేక మహిళలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. మహిళల ఇబ్బందులను ప్రజా సంకల్పయాత్రలో తెలుసుకున్న జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే విడతల వారీగా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఆసరా పథకం ద్వారా ఇప్పటికి రెండు సార్లు రుణమాఫీ చేయగా.. తాజాగా మూడో విడత సాయం అందించారని తెలిపారు. అబద్ధపు చంద్రబాబు 500 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా కల్పించి, నామినేటెడ్ పదవులతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సీట్లు కేటాయించిన ఘనత జగనన్నకే దక్కుతుందని కొనియాడారు. వచ్చే ఎన్నికల నాటికి రాజాం నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు అధికంగా ఉన్న విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా గోదావరి నదీ జలాలు రానున్నాయని తెలిపారు. సుమారు 2.50 లక్షల ఎకరాలకు పైగా పంట పొలాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎన్నికల ముందు మొసలికన్నీరు కార్చుతాడని, పొరపాటున టీడీపీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలన్నీ కాలగర్భంలో కలసిపోతాయని హెచ్చరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించాలని కోరారు. సంతకవిటి మండల పరిధిలో 1186 మహిళా సంఘాల్లోని 12,842 మంది మహిళలకు సంబంధించి రూ.10.05 కోట్లు మూడో విడత ఆసరాలో భాగంగా మంజూరైందన్నారు. అనంతరం మహిళాసంఘ సభ్యులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సిరిపురపు జగన్ మోహనరావు, ఎంపీపీ సిరిపురపు మంజుల, వైఎస్సార్‌సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పండు పాపారావు, సిరిపురం సర్పంచ్ డోల తిరుపతి, సచివాలయాల మండల కన్వీనర్ రాగోలు రమేష్‌నాయుడు, బత్తుల జ్యోతీశ్వరరావు, పండు రాజగోపాలనాయుడు, దవళ నరసింహమూర్తి, వావిలపల్లి రమణారావు, మొయ్యి మోహనరావు, మాజీ వైస్ ఎంపీపీ గండ్రేటి కేసరి, వైఎస్సార్ క్రాంతిపథం డీపీఎం బంగారమ్మ, ఏసీ చిరంజీవి, ఏపీఎంలు డి.సీతారాం, ఎస్.అప్పలనాయుడు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుశీల, తహసీల్దార్ సులోచనారాణి, ఎంపీడీఓ ఎస్.రఘునాథాచారి, తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

క్షీరాభిషేకం..

మూడో విడత ఆసరా చెక్కు పంపిణీ చేసిన తర్వాత మహిళా సంఘ సభ్యులందరూ జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

చాలా మంచి పథకం..



వైఎస్సార్ ఆసరా పథకం చాలా మంచి పథకం. రెండు విడతలతో పాటు మూడో విడత కూడా ఆసరా వచ్చింది. ఒక్కో విడతలో రూ.40 వేల చొప్పున మంజూరైంది. ఎటువంటి ప్రలోభాలు లేకుండానే నేరుగా బ్యాంక్ ఖాతాకు జమైంది.

– అంబళ్ల సరస్వతి, మొయ్యమ్మతల్లి(1) మహిళా సంఘం, చింతలపేట

మళ్లీ జగనే సీఎం..



సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం. మూడు విడతల్లోనూ రూ. 50 వేల చొప్పున మాఫీ జరిగింది. జగనన్న రుణం తీర్చుకోలేనిది.

– వావిలపల్లి రమణమ్మ, కరుణా గ్రూపు, గరికిపాడు

7 నుంచి ఇంటింటి ప్రచారం



పిన్నవలసలో మాట్లాడుతున్న జేసీఎస్ శంకరరావు

బాడంగి: 'నువ్వే మా నమ్మకం జగనన్న' కార్యక్రమంలో భాగంగా ఈనెల 7 నుంచి రెండు వారాల పాటు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలని మండల జేసీఎస్ కన్వీనర్ మరిపి శంకరరావు అన్నారు. మండలంలోని కోడూరు, పిన్నవలస, బాడంగి గ్రామాల్లో బుధవారం గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో సమావేశమై చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ప్రతీ ఇంటికి వెళ్లి వారితో మాట్లాడాలని, ప్రభుత్వ పథకాలను వివరించాలని, వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. వారి అంగీకారంతో ప్రభుతం ఇచ్చిన స్టిక్కర్లను వారి ఇంటికి అతికించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దింటి రామరావు, వైఎస్సార్ సీపీ నాయకులు తెంటు మధుసూదనరావు, సురేష్, రామినాయుడు, తిరుపతినాయుడు, ఎం.భాస్కరరావు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాల అమలులో చరిత్ర



ప్రచార సామగ్రిని అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

బొబ్బిలి: సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా నిర్వహించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారని మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు అన్నారు. వైఎస్సార్‌సీపీ జేసీఎస్ పట్టణ ఇన్‌ఛార్జి రేజేటి ఈశ్వరరావు(విను) ఆధ్వర్యంలో పట్టణంలోని 4,16,17,27,28,29,30,31 వార్డుల పరిధిలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం పట్టణంలోని కళాభారతి మున్సిపల్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, జేసీఎస్ టౌన్ ఇన్‌ఛార్జిలు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉద్దేశాలను, విధి విధానాలను వివరించారు. అనంతరం గృహసారథులకు ప్రచార సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చోడిగంజి రమేష్ నాయుడు, వాడపల్లి వనజ కుమారి, చోడిగంజి అనసూయ, ఒమ్మి మహాలక్ష్మి, పాలవలస ఉమాశంకర్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ రియాజ్‌ఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు మామిడి చంటి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్..' కిట్ల పంపిణీ



కిట్లు అందిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యుడు, తదితరులు

రాజాం: మండలంలోని సోపేరు, గార్రాజుచీపురుపల్లి, ముద్దాడ జోగివలస, బొమ్మినాయుడువలస, ఒమ్మి, తదితర గ్రామ పంచాయతీల్లో జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నవ్వే జగన్ కార్యక్రమానికి సంబంధించిన కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ లావేటి సులోచన, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు బండి నరసింహులు, పీఏసీఎస్ అధ్యక్షుడు వాకముల్ల చిన్నంనాయుడు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, జీసీఎస్ కన్వీనర్ శ్రీరంగంనాయుడు, గెడ్డాపు అప్పలనాయుడు, తదితరులు వీటిని ఆయా పంచాయతీల సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు అందజేశారు. ఈనెల 7 నుంచి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

డయాలసిస్ రోగికి పింఛన్ మంజూరు



డయాలసిస్ రోగికి ఫించన్ అందిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు, తదితరులు

రాజాం: మండలంలోని మారేడుబాక గ్రామానికి చెందిన బొండాడ తవిటయ్య అనే డయాలసిస్ పేషెంట్‌కు కొత్తగా ఫించన్ మంజూరైంది. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన సచివాలయంలో దరఖాస్తు చేయగానే ప్రభుత్వం ఫించన్ మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కంబాల జోగులు రోగికి పింఛన్ అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు బండి నరసింహులు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, వంజరాపు విజయ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ కామోదులు శ్రీరంగనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

రాజాం సిటీ: మండల పరిధిలోని అంతకాపల్లి పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీనివాస కల్యాణంతో పాటు గరుడ సేవ కార్యక్రమాలు బుధవారం చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మొదటిసారిగా బ్రహ్మోత్సవాలు జరగడంతో అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల కోలాట నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ వెంకటయ్య, సూపరింటెండెంట్ వెంకటరమణ, చంద్రమౌళీశ్వరశర్మ, శేషుబాబు, గ్రంధి భాస్కరరావు, ఆర్.అన్నంనాయుడు, గ్రంధి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

గృహసారథులకు అవగాహన

మెంటాడ: మండలంలో రేపటి నుంచి ప్రారంభం కానున్న 'మా నమ్మకం నువ్వే జగన్', 'మా భవిష్యత్ నువ్వే జగన్' కార్యక్రమంపై గృహసారథుల కన్వీనర్ కనిమెరక త్రినాథ్ ఆధ్వర్యంలో బుధవారం జయితి, చల్లపేట, జక్కువ, పోరాం, ఇప్పలవలస గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని సచివాలయాల్లో వలంటీర్లుకు, గృహసారథులకు పూర్తిస్థాయి అవగాహన కలిగించి ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలపై ఎలా ప్రచారం చేయాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు వైసీపీనాయకులు పాల్గొన్నారు.

నేడు కాశిందొరవలసలో 'గడపగడపకు..'

బొబ్బిలి: మండలంలోని కాశిందొరవలస, నారాయణప్పవలస గ్రామాల్లో గురువారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛను అందజేత



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శివకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ వెంకటలక్ష్మి

బొబ్బిలి: మండలంలోని గంగన్నపాడు గ్రామానికి చెందిన బుడ్డి శివ అనారోగ్యంతో విశాఖపట్నంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పింఛనుదారుడు కావడంతో గ్రామ వలంటీర్ వెంకటలక్ష్మి బుధవారం విశాఖపట్నం వెళ్లి పింఛను అందజేశారు. వలంటీర్ సేవాభావాన్ని గ్రామ పెద్దలు, లబ్ధిదారుని కుటుంబ సభ్యులు అభినందించారు.

అనధికార చిట్టీలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

బొబ్బిలి: అనధికార చిట్టీలు నిర్వహిస్తూ ప్రజల నుంచి పెద్ద మొత్తంలో సొమ్ము వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎం.నాగేశ్వరరావు అన్నారు. బుధవారం రాత్రి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇటీవల కొంతమంది వ్యక్తులు చిట్టీల పేరుతో, అధిక వడ్డీలు ఆశ చూపి దినసరి కూలీలు, కార్మికులు, రైతులు, వీధి వ్యాపారులు, వివిధ వర్గాల ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. అటువంటి వారిపై బైండోవర్‌లు నమోదు చేస్తామన్నారు. అధిక వడ్డీలకు ఆశపడి కొంతమంది తాము కష్టపడి సంపాదించుకున్న సొమ్మును పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఇటువంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

2024లో కూడా విజయం మాదే..

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



తెర్లాం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

తెర్లాం: రానున్న ఎన్నికల్లో బొబ్బిలి ఎమ్మెల్యేగా మరోసారి భారి మెజార్టీతో విజయం సాధిస్తానని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ధీమా వ్యక్తం చేశారు. తెర్లాంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యే టికెట్ రాదని, ఓడిపోతానని టీడీపీ నాయకులు సోషల్ మీడియాలో అభూతకల్పనలు సృష్టిస్తూ ప్రచారం చేస్తున్నారన్నారు. బొబ్బిలి సిట్టింగ్ ఎమ్మెల్యేగా 2024లో కూడా తానే పోటీచేస్తానని, 2019లో వచ్చిన మెజార్టీ కంటే అధిక మెజార్టీతో విజయం సాధిస్తానని అన్నారు. టీడీపీ నుంచి బొబ్బిలి ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి వస్తుందో ఆ పార్టీ నాయకులకే స్పష్టత లేదన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వైఎస్సార్‌సీపీ బలంగా ఉందని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు, అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధికి తాను చేస్తున్న కృషే వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తాయని శంబంగి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు ఎంపీపీ ఉమాలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు బాబ్జీరావు, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరావు, జేసీఎస్ మండల కన్వీనర్ సత్యనారాయణ, జెడ్పీటీసీ ప్రతినిధి రామారావు ఉన్నారు.

'జగనన్నే మా భవిష్యత్'ను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, కంబాల జోగులు



తెర్లాం: జగనన్నే మా భవిష్యత్ పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి



జగనన్నే మా భవిష్యత్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగులు, తదితరులు

తెర్లాం: బొబ్బిలి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈ నెల 7 నుంచి 20 వరకు జరగనున్న 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నర్సుపల్లి బాబ్జీరావు, జేసీఎస్ మండల కన్వీనర్ చేపేన సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం గృహసారథుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రతీ ఇంటికీ వెళ్లి గత ప్రభుత్వాలకు–ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఉన్న తేడాను తెలియజేసి ప్రజల స్పందనను గుర్తించాలని తెలియజేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించేలా, మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, జెడ్పీటీసీ ప్రతినిధి గర్భాపు రామారావు, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు జగన్నాథం, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాజాం: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కంబాల జోగులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 7 నుంచి 14 రోజుల పాటు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల అవసరాలు గుర్తించడంతో పాటు పార్టీ పట్ల ప్రజల అభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. కార్యకర్తలకు కూడా అండగా ఉండే నాయకత్వం ఉందన్నారు. సమర్థవంతమైన నాయకత్వంతో ముందుకు వెళ్తున్నామన్నది ప్రతి ఒక్కరికీ తెలిసేలా చేయాలని సూచించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. అలాగే ప్రతి ఇంటికీ సీఎం ఫొటో ఉన్న స్టిక్కర్‌ను అతికించాలని సూచించారు. గత ప్రభుత్వాలకు ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరించాలన్నారు. అంతకుముందు 'జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలనాయుడు, పొట్నూరు లక్ష్మణరావు, కరణం సుదర్శనరావు, జెడ్పీటీసీ సభ్యుడు బండి నరసింహులు, పీఏసీఎస్ అధ్యక్షుడు వాకముల్లు చిన్నంనాయుడు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, జేసీఎస్ కన్వీనర్లు సత్యనారాయణ, కామోదుల శ్రీరంగంనాయుడులు, గెడ్డాపు అప్పలనాయుడు, వంజరాపు విజయ్‌కుమార్, కలమట శంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పాలనను ప్రజలకు వివరించాలి

- ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు



రొంపల్లిలో సంక్షేమ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి

రామభద్రపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పాలనను ప్రజలకు వివరించాలని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు సూచించారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని జన్నివలస, కొట్టక్కి, తారాపురం, రొంపల్లి సచివాలయాల పరిధిలోని కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో బుధవారం ససమావేశం నిర్వహించారు. ప్రతీ గడపకు వెళ్లి గత ప్రభుత్వ పాలనకు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు తేడాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలం నాయుడు, జన్నివలస, కొట్టక్కి, మిర్తివలస సర్పంచ్‌లు అప్పికొండ అనురాధ, సారంగదొర, మజ్జి రాంబాబు, కొట్టక్కి ఎంపీటీసీ రమణమ్మ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యూఎల్ఎన్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

93 శాతం పింఛన్ల పంపిణీ

రేగిడి: మండలంలో 93 శాతం మేర పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ జి. కాశీవిశ్వనాథరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 39 గ్రామ పంచాయతీలకు సంబంధించి 10,885 మంది పింఛన్‌దారులకు గాను బుధవారం నాటికి 10,147 మందికి పింఛన్ సొమ్ము అందజేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన వారికి కూడా గురువారం సాయంత్రానికి పింఛన్లు అందజేస్తామన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు..

మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జగ్జీవన్‌రామ్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు సూచించారు.

– బొబ్బిలి/రాజాం నెట్‌వర్క్



రాజాం సిటీ: జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం



బాడంగి: హరిజనపాల్తేరులో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యజ్జల ప్రేమ్‌బాబు, బాలరాజు, తదితరులు



బొబ్బిలి: ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల వేస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



రాజాం : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్, తదితరులు



తెర్లాం: ఉద్దవోలులో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ తదితరులు